పెదవులతోనే నవ్వాడు దేశ్‌ముఖ్.

"టైమ్ సార్! ఐ బిలీవ్ టైమ్......ఐ రెస్పెక్ట్ .......కాలంతో పరుగెత్తగలిగేవాడికే కాలం అనుకూలిస్తుంది. టైమ్ అండ్ లక్......వీటి విషయంలో మీకు చిన్న చూపు......కానీ ఇవాళ నన్నూ, నా పరిస్థితినీ చూశారు కదా! మీ దగ్గర పని చేసిన పాతిక మంది ఎగ్జిక్యూటివ్స్‌లో ఒకడిగిగా వున్న వాడ్ని నేడు నా బిజినేస్ టర్నోవర్ ఎన్ని బిలియన్ డాలర్సో నాకే తెలీదు" గర్వంగా అన్నాడతను.

"టైమ్ అండ్ లక్ గురించి ఎప్పుడో మనం మాట్లాడుకున్నాం అవునా?" జ్ఞాపకం తెచ్చుకోవడానికి ప్రయత్నించాడు దేశ్‌ముఖ్.

"ఎస్......ఎస్. నన్నింత వాడ్ని చేసినవి టైమ్ అండ్ లక్......టైమ్ ఈజ్ మై గ్రేటెస్ట్ ఎస్సెట్, ఆండ్ ఐషల్ రిజట్ మై సెల్ఫ్ టు ఇట్. ఆన్ ఎ బడ్జెట్ సిస్టమ్......విచ్ యూజ్‌డ్ ఫర్ సెల్ఫ్ ఇంప్రూవ్‌మెంట్- అదే నా లక్" ఆ మాటలు చెపుతున్నప్పుడు మహంత కళ్ళల్లో మెరిసిన మెరుపుని గమనించాడు దేశ్‌ముఖ్ దేశ్‌ముఖ్ గ్లాస్ ఖాళీ అయ్యింది.

"నీతో ఆర్గ్యూ చేయడం నాకిష్టం లేదు. బట్......నా పాయింటు నీకు తెలుసు. అదే మళ్ళీ చెపుతున్నాను......టైమ్ అండ్ లక్ కాలం, అదృష్టం ఆకాశంలోకి తీసుకెళతాయి కానీ అవ్వన్నీ టెంపరరీ అదృష్టాన్ని నిన్ను బిలియనీర్ చేస్తాయి......నిన్ను ఆకాశంలో తీసుకెళతాయి కానీ అవ్వన్నీ టెంపరరియే......స్పాన్ ఆఫ్ ఫ్యూ ఇయర్స్......కొన్ని సంవత్సరాలు..... అందుకే వాటిని కాలం, అదృష్టము అంటారు" నవ్వాడు దేశ్‌ముఖ్.

"అంటే.....నా ఎంపైర్, కొన్ని సంవత్సరాల్లో కూలిపోతుందనా మీ వుద్దేశ్యం?" మహంత ముఖం అకస్మాత్తుగా మారిపోయింది.

మనిషి పతనానికి నాంది నెగిటివ్ యాటిట్యూడ్ అది ఎప్పుడు ఎలా మనిషిలో ప్రవేశిస్తుందో ఎవరికీ తెలీదు

ఏపిల్ పండులో కనబడకుండా దూరిన సూక్ష్మక్రిమిలాంటిది నెగిటివ్ యాటిట్యూడ్. దానికి అసూయ విత్తనం.

"కూలి పోతుందని నేను చెప్పలేను ఎందుకంటే నువ్వు చాలా తెలివయినవాడివి. నీకీర్తి రూపంలో మార్పు రావచ్చు" నిర్భయంగా అన్నారు దేశ్‌ముఖ్.

మహంత ముఖం కందగడ్డలా మారిపోయింది.

"మీ కళ్ళెదటే నేను పెరగడం.....అతి తక్కువ టైమ్‌లో ప్రపంచములో గొప్పవాళ్ళల్లో ఒకడ్ని కావడం. మీకు జలసీ ఐనో దట్......మీరు వర్క్స్ ప్లానింగ్‌ని నమ్ముతారు.......దట్ వజ్ ట్రాష్.......వర్క్స్, ప్లానింగ్ వున్న వ్యక్తి ఇంటలెక్చువల్ కావచ్చు........బిజినెస్ మేన్ కాలేడు. ప్రతి

ఉద్వేగంగా అన్నాడు మహంత.

"నో మైడియర్ మహంత! వర్క్స్, ప్లానింగ్, ఎటర్నల్ మానిఫెస్టో ఫర్ వరల్డ్స్ సక్సస్‌ఫుల్ పీపుల్......అదృష్టాన్ని నమ్ముకుని పరుగెత్తేవాడ్ని కాలం నమ్మదు. కాలం కత్తిలాంటిది.....నీ వర్క్స్, నీ ప్లానింగ్ సక్రమంగా లేనినాడు ఆ కత్తినీ మెడమీదే పడుతుంది" నిండిన రెండో పెగ్‌ని సిప్ చేస్తున్నాడు దేశ్‌ముఖ్.

"అంటే ........" గ్లాస్‌లోని డ్రింక్‌ని గబగబా తాగేస్తూ అన్నాడు మహంత.

"నువ్వు క్రూయల్‌గా రియాక్ట్ కాకపోతే ఒక విషయం చెప్తాను వింటావా?" సాధ్యమైనంత కూల్‌గా అడిగాడు దేశ్‌ముఖ్.

"చెప్పండి."

"నువ్వు కాలాన్న, అదృష్టాన్నీ నమ్ముతున్నావు. నువ్వో అద్భుతమైన ఎంపైర్‌ని బిల్డప్ చేసావు......కానీ ఆ ఎంపైర్‌ని రేపు నీ కొడుకుకి యివ్వాలని నీ ప్రయత్నం......నీ అంత అదృష్టం వంతుడు నీ కొడుకు కాకపోతే.......అప్పుడు నీ సామ్రాజ్యం ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించావా?"

దేశ్‌ముఖ్ ప్రశ్నకు బిత్తరపోయాడతను.

వెంటనే జవాబు చెప్పలేకపోయాడు.

"సెల్ఫ్ కాన్ఫిడెన్స్ వర్క్‌లోంచి, ప్లానింగ్‌లోంచి వస్తుంది తప్ప లక్‌లోంచి రాదు. ప్లానింగ్ ద్వారా, వర్క్ ద్వారా పది రూపాయలు సంపాదించిన వ్యక్తి ఒక బిలియనిర్ కన్నా గొప్పవాడు. ఇంతెందుకు..........నువ్వు నమ్మిన అదృష్టాన్ని నీ కొడుక్కి యివ్వగలవా చెప్పు? లక్ ఓ చెక్ కానీ కాదు గదా?" నవ్వాడు దేశ్‌ముఖ్.

"నా అదృష్టానికి నా తెలివితేటలు తోడయ్యాయి. నేను బిలియనీర్ని అయ్యాను. మీకు తెలివితేటలున్నాయి అదృష్టంలేదు. అంటే మీ కాలం కల్సిరాలేదు. నిజం చెప్పండి......మీరు బిజినెస్ జీనియస్ ఇవాళ నన్ను చూసి అసూయపడితే పరిస్థితి మీకెందుకొచ్చింది? లేక ఆఫ్ లక్.........మీకు కాలం, అదృష్టం కల్సిరాలేదు కాబట్టి."

దేశ్‌ముఖ్ అతని అజ్ఞానికి అనసులోనే నవ్వుకున్నాడు.

"నేను అదృష్టవంతుణ్ని......అందుకే ఎంతమంది శత్రువులు నన్ను ఎన్ని విధాలుగా బిజినెసలో అణగదొక్కాలనుకున్నా రాకెట్‌లూ నేను పైకి దూసుకుపోతున్నాను రేపు నా అదృష్టాన్ని నా కొడుక్కిస్తాను. చూస్తుండండి........పవర్, మనీ ఈ మహంత స్వంతం మహంత విశ్వ విజేత అయ్యే క్షణం అతి త్వరలో వుంది." విలక్షణ నవ్వాడతను.

దేశ్‌ముఖ్ మౌనంగా వుండిపోయాడు.

"చూడండి దేశ్‌ముఖ్ సాబ్! స్మాల్ బెట్! వర్క్, ప్లానింగ్స్‌ని నమ్మే మీరు అదృష్టవంతుడ్నియిన నన్ను ఓడించగలరా......చెప్పండి........నా ఎంపైర్‌ని కూలదోయగలరా?

బెట్ కట్టండి కమాన్" చాలా పౌరుషంగా అన్నాడతను.

గ్లాసు టేబుల్ మీద పెట్టి కనురెప్పలెత్తి చూశాడు దేశ్‌ముఖ్.

ఇద్దరి మధ్యా నిశ్శబ్దం.

ఒకే ఒకక్షణం ఆలోచనలోపడ్డాడు దేశ్‌ముఖ్. సిగార్ తీసు వెలిగించాడు. పొగను వూదుతూ......

"నిన్ను నేను పడగొట్టలేను" నెమ్మదిగా అన్నాడు దేశ్‌ముఖ్.

"చూశారా.......చూశారా......మీరే ఒప్పుకున్నారు" కుషీగా నవ్వుతూ అన్నాడతను.

"పడగొట్టాల్సిన అవసరంలేదు" మళ్ళీ నెమ్మదిగా అన్నాడు. దేశ్‌ముఖ్.

చటుక్కున అతని నవ్వు ఆగిపోయింది.

"మరి......." మహంత భృకుటి మడతపడింది.

"పెద్ద బిల్డింగును పడగొట్టాడానికి పెద్ద బాంబు అఖ్ఖర్లేదు........చిన్న గునపం చాలు" వ్యంగ్యంగా అన్నాడు దేశ్‌ముఖ్.

"అంటే?"

"ఇంకా స్పష్టంగా చెప్పమంటావా......నీ ఎంపైర్‌ని పడగొట్టడానికి నా తెలివితేటలే వుపయోగించాల్సిన అవసరంలేదు......రోడ్డుమీదు పోయే ఒక అమ్మాయిని పిలిచి ట్రైనింగ్ యిస్తే చాలు.......దట్సాల్" దేశ్‌ముఖ్ నోటివెంట అనుకోకుండా వచ్చిందా మాట.

ఆ మాటతో ప్రపంచాన్ని శాసిస్తున్నాననుకున్న మహంత ముఖం వెలవెలబోయింది.

కందగడ్డలా మారిపోయింది.

అతని నరాల్లో రక్తం జర జర ప్రాకింది. హృదయం కోపంతో భగ్గున మండిపోయింది.

ఇంకెవరైనా ఆ మాట అంటే-

ఎలక్ట్రిక్ చెయిర్‌కి ఆహుతయ్యేవాడు!

కానీ ఎదురుగా వున్నవాడు దేశ్‌ముఖ్!

"యూ ఆడ్ జోకింగ్......ఆర్యూ ఇన్‌సల్టింగ్ మీ........" తనని తను కంట్రోల్ చేసుకోడానికి ప్రయత్నిస్తూ వ్యంగ్యంగా అన్నాడతను.

"నాట్ జోకింగ్.........డెడ్‌లీ సీరియస్" ఇంకేదో చెప్పబోయాడు దేశ్‌ముఖ్.

చెప్పనివ్వలేదు అతను.

అప్పటికే అతని నరాలు కణకణమంటున్నాయి. కోపంతో ఎర్రటి ముఖం మరింత ఎర్రగా అయిపోయింది.

అతని పిడికిట్లోని జిన్ గ్లాసు ఎప్పుడు ముక్కలైపోయిందో.....చప్పుడు చేయకుండా ముక్కలైంది.

అరచేతికి గుచ్చుకున్నాయి రెండు గాజు ముక్కలు.

"అయామ్ రెడీ ఫర్ యువర్ ఛాలెంజ్. ఒన్ ఇయర్.......ఒన్ ఇయర్......సంవత్సరం గడుస్తున్నాను. బిలియన్లకు పడగలెత్తిన నన్ను పెన్నీలెస్ పాపర్‌ని చేయాలి. చేయగలరా...... అదీ మీరనుకున్న ఆర్డినరీ కామన్ యంగ్ లేడీ చేత......ట్రై యువర్ లక్......ఐ లైక్ బెట్స్..............బెట్ లేకపోతే ఇండియాకు మహాభారతే లేదు.......మానవ జీవితమే లేదు.

దిసీజ్ ఛాలెంజ్ బిట్వీన్ యు అండ్ మీ.......బెట్ ఏతో చెప్పండి" పౌరుషంగా అన్నాడు మహంత.

వెంటను బదులివ్వలేదు అతను.

"మిష్టర్ దేశ్‌ముఖ్ ......నన్ను ఢీ కొనడం అమెరికన్ స్పేష్‌షిప్‌ని ఢీకొనడం లాంటిదని మీకు తెలుసు.......మీరు వెనక్కి తగ్గిపోయినానేనేమీ అనుకోను.......మరోసారి ఆలోచించుకోండి."

"నేను ఆలోచిస్తుంది నీ గురించి....నువ్వు ఓడిపోతే సూసైడ్ చేసుకోకూడదు"

సూసైడ్!

వరల్డ్ రిచ్చెస్ట్ పర్సనాలిటీస్ మెంటాలిటీ తెల్సిన దేశ్‌ముఖ్ అలా అనగానే వులిక్కిపడ్డాడు అతను.

"నేనంత పిరికివాడ్ని కాదు. ........డోంట్ ఫుట్ మి ఇంటూ సైకలాజి కల్ ఫియర్. ఎస్.... నేనే.....ఓడిపోతే.....నా ఎంపైర్‌ని మీకిచ్చేస్తాను. దిసీజ్ ట్రూ......నా బర్త్‌డే సాక్షిగా చెప్తున్నాను. మరి......మరి మీరు ఓడిపోతే?"

"చెప్పు......ఏం చేయమంటావో చెప్పు" కూల్‌గా అడిగాడాయన.

"నా దగ్గర ఫోర్తుక్లాస్ ఎంప్లాయిగా పని చేయాలి" క్రూడ్‌గా అన్నాడతను

"ఓ.కె" రెండు క్షణాల తర్వాత బదులిచ్చాడు దేశ్‌ముఖ్

"ఒక్క షరతు మిస్టర్ దేశ్‌ముఖ్ ......ఈ బెట్ మనిద్దరి మధ్యే..........

ఈ విషయం మీకూ, నాకూ తప్ప మూడో వ్యక్తికి తెలియకూడదు. దిసీజ్ ఏన్ ఇంటలెక్చువల్ బ్రెయిన్ గేమ్. ట్రీట్ ఇట్ లైక్ దట్ అండ్..........
మేక్ ష్యూర్ ఆఫ్ దట్.......ఇన్ ఎని మేనర్......వయొలెన్స్ షుడ్ నాట్ బీ ప్రమోటెడ్."

"ఓ.కే.......నేను గానీ, నా వాళ్ళు గానీ ఎలాంటి పరిస్థితుల్లోనైనా రైఫిల్‌ని పట్టుకోకుండా చూసే బాధ్యత నాది. మరి నువ్వు?" అడిగాడు దేశ్‌ముఖ్.

"ఏ పరిస్థితుల్లోనూ నేను మీకు ప్రాణహాని తలపెట్టను" కూల్‌గా చెప్పాడు అతను చెప్పి

చేతి వాచీ చూసుకున్నాడు.

"మిస్టర్ దేశ్‌ముఖ్......మన బెట్ ఈ క్షణం నుంచి ప్రారంభ మౌతుంది. మనం ఇండియన్ టైమ్ అండ్ డేట్‌ని ఫాలో అవుదాం.........ఏమంటారు?"

"యాజ్ యు లైక్ మేన్" లేచి నిలబడ్డాడు దేశ్‌ముఖ్

ఇద్దరూ పక్క పక్కనే మౌనంగా నడుస్తున్నారు.

"ఒన్ మినిట్ ప్లీజ్" మళ్ళీ వెనక్కి వెళ్ళాడు మహంత. చేతిలో వీడియో డిస్క్‌తో అతని దగ్గరకొచ్చాడు.

"బెట్ మనిద్దరిమధ్య అయినా అందుకు సాక్ష్యం అవసరం. దిజీజ్ ద డిస్క్......ఈ పది హేను నిమిషాల సేపు మన డిస్‌కషన్ ఈ డిస్క్‌లో వుంది. ఎప్పుడు ఏం అవసరం వస్తుందో చెప్పలేం కీప్ విత్ యూ" ఆ డిస్క్‌ని అతని చేతిలో పెట్టాడు మహంత.

ఇద్దరూ రన్‌వే మీద నడుస్తున్నారు.

"నన్ను ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిగాచూడడం నీ సరదా కదూ?" తల తిప్పి అడిగాడతను

"ఎస్ .......ఎందుకంటే నాలక్, హైట్స్ అదోక స్టేటస్ సింబల్ కావాలి మేబీ ఇటీజ్ క్రూయల్......బట్......ఇట్స్ మై విష్" కన్పించనిక్రూయల్.....బట్......ఇట్స్ మై విష్" కన్పించని క్రూరత్వం మహంత మనసులో

"ఐ విష్‌యూ ఆల్ ది బెస్ట్ మహంతా" పది నిమిషాల తర్వాత తన ఫ్లైట్ ఎక్కబోతూ అన్నాడు అతను.

"ఐ టూ సేమ్ దేశ్‌ముఖ్. మధ్యలో మనం ఒకటి రెండుసార్లు ఫోన్లో మాట్లాడుకుంటే బావుంటుంది" జాలిగా నవ్వుతూ అన్నాడతను.

"వైనాట్ షూర్.......షూర్" ముందుకు నడుస్తూ అన్నాడు దేశ్‌ముఖ్. అప్పటికే అతని పి.ఎ. ఇద్దరు అసిస్టెంట్లు ఫ్లయిట్ ఎక్కేశారు.

"సీయూ మిష్టర్ మహంత......" అని చెప్పి పక్కకు తిరిగి ఏదో జ్ఞాపకం వచ్చి, మహంత ముఖంలోకి చూసి-

నీ బర్త్‌డే పార్టీలో నీ కొడుకు కన్పించలేదు. కదూ......ఏం" అడిగాడతను.

"హి ఈజ్ బిజీ" వెళ్ళిపోయే ముందు దేశ్‌ముఖ్ సడన్‌గా తన కొడుకు గురించి ఎందుకు అడిగాడో అర్థం కాలేదు అతనికి.

మరికొద్ది నిమిషాల తర్వాత-

దేశ్‌ముఖ్ ఫ్లైట్ గాల్లోకి ఎగిరింది.

ఎయిర్‌పోర్టు నుంచి హాలీడే రిసార్ట్‌కి వస్తున్న అతను దేశ్‌ముఖ్ తో తను చేసిన ఆర్గ్యుమెంట్ అంతా జ్ఞాపకాని కొస్తోంది.

తను తొందరపడ్డాడు. నో.......నో......

దేశ్‌ముఖ్ సీరియస్‌నెస్ ఎలాంటిదో తనకు తెలుసు.

డెడ్‌లీ ప్లాన్స్, డేంజరస్ ప్లాన్స్, ఇంటెలిజెంట్ ప్లాన్స్......ఆత్యద్భుతంగా వేయగలిగిన వ్య క్తి అతను.

చేస్తాడు.

బీ కేర్‌ఫుల్ మేన్......బీ కేర్ ఫుల్......మహంత బ్రెయిన్ హెచ్చరిస్తోంది.

ఏదో తెలియని భయం ప్రవేశించింది అతనిలో.

వరల్డ్ గ్రేటెస్ట్ ఆండ్ రిచ్చ స్ట్ పీపుల్ గెస్టులుగవచ్చిన తన బర్త్‌డే పార్టీ చివర
అనుకోకుండా
తలెత్తిన ఈ ఛాలెంజ్ వరల్డ్ గ్రేటెస్ట్ ఈ వెంట్‌గా చరిత్రలో నిలిచిపోతుందన్న విషయం-

మహంత వూహించని విషయం.

*            *            *            *            *            *

స్పెయిన్లో........

ఈ సంఘటన జరిగి సరిగ్గా నలభై అయిదు నిమిషాలైంది.

ఇండియాలో, ఆంధ్రప్రదేశ్‌లో.......

రాయలసీమలోని కడపకు యాభై మైళ్ళ దూరంలో వున్న ఆ కుగ్రామంలో.....

రాత్రి 10-20 నిమిషాలైంది.

ఊరికి రెండు కిలోమీటర్ల దూరంలో వుందినేషనల్ హైవే. ఆ నేషనల్ హైవేకి ఒక పక్కన, ఓ టీ బడ్డీ చీకట్లో తాబేలులా వుంది.

అదే సమయంలో..........

గాజుకళ్ళ ముసిల్దానిలా మసక హెడ్‌లైట్స్‌తో వచ్చిన ఓ డొక్కు బస్సు టీ బండి పక్కన రోడ్డు మీద ఆగింది.

ఆ బస్సులోంచి ముగ్గురు వ్యక్తులు దిగారు.

ఇద్దరు వ్యక్తులు షర్టులు, ఫ్యాంటులు వేసుకున్నారు. మూడో వ్య క్తి పంచె, జుబ్బా వేసుకున్నాడు.

"యాదవ్ రెడ్డీ.....ఇక్కడ నుంచి ఉరెంత దూరం" ఒక వ్య క్తి అడిగాడు. అతని పేరు కుమారస్వామి నలభై ఏళ్ళుంటాయి అతనికి.

"రెండు కిలోమీటర్లు" చెపాడు యాదవ్‌రెడ్డి.

"సంచిలో రెండు ఫుల్‌బాటిల్స్ వున్నాయి ఇక్కడెక్కడైనా కూర్చుందాం" రెండో వ్య క్తి అన్నాడు అతని పేరు నర్సింహ అతనికో ముఫ్ఫై ఏళ్ళుంటాయి.

వెళ్ళే దారిలో పాడుబడ్డ బిల్డింగుంది.....దానరుగుమీద కూర్చుందాం....." చెప్పాడు యాదవరెడ్డి.

ముగ్గురూ పావుగంట సేపు నడిచారు.

మట్టి రోడ్డుకి ఎడంపక్కి పాడుబడ్డ బిల్డింగు, విశాలైన పెద అరుగు.